




19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 8


TELANGANA RISING GLOBAL SUMMIT

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- డిసెంబర్ 8,9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహణ
- వేదిక కానున్న మీర్‌ఖాన్ పేట్, 120 ఎకరాల్లో సమ్మిట్
- హాజరు కానున్న కేంద్ర మంత్రులు, దేశ విదేశాల వ్యాపార వేత్తలు, ప్రముఖులు
- మూడంచల భద్రత, మెటల్ ఫ్యాబ్రికేటర్స్‌తో చుట్టూ రక్షణ వలయం
- సమ్మిట్‌లో సంక్షేమం, వైద్య, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు
- చర్చాగోష్టిల కోసం రెండు ప్రత్యేక షెడ్లు, పరిశ్రమల ప్రదర్శన కోసం మూడు ఎక్స్‌ఫో హాల్స్
- డిసెంబర్ 3వ తేదీలోగా అన్ని పనులు పూర్తి చేసేలా చర్యలు, నాలుగు, ఐదు తేదీల్లో ట్రయల్ రన్





**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 28) :** అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ నిలిపే లక్ష్యంతో డిసెంబర్ 8, 9వ తేదీల్లో ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్‌కు కేంద్ర మంత్రులతో పాటు దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులు 2600 వరకు హాజరవుతున్నారు. సమ్మిట్‌లో తెలంగాణ ఔనత్యాన్ని చాటేలా.. సంక్షేమం, వైద్య, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్టక్చర్ తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 120 ఎకరాల విస్తీర్ణంలో ఇప్పటికే మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. మెటల్ ఫ్యాబ్రికేటర్స్‌తో చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రాంగణం వేదిక తో సహా సెమినార్ హాల్, ఎగ్జిబిషియన్ హాల్స్, డైనింగ్ ఏరియా, వీఐపీ లాంజ్, కిచెన్ ఇలా మొత్తం 33 ప్రాంతాల్లో 33 ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేస్తుంది. వీటిలో 3200చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రారంభ వేదికతో పాటు మరో 3200చదరపు మీటర్ల విస్తీర్ణంలో డైనింగ్ హాల్ ఏర్పాటుచేస్తున్నారు. చర్చాగోష్టిల కోసం రెండు ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేస్తుంది. ఫ్యూచర్ సిటీలో రాబోతున్న పరిశ్రమల ప్రదర్శన కోసం మూడు ఎక్స్‌ఫో హాల్స్‌ను సిద్ధం చేస్తుంది. ఆకర్శనీయమైన స్వాగత ద్వారంతో పాటు 1200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక

మిగతా 2లో

# నామినేషన్ల జోరు

- రెండో రోజు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 891 నామినేషన్లు
- సర్పంచ్ కోసం అత్యధికంగా ఫరూక్‌నగర్‌లో 55, వార్డు సభ్యుడి కోసం శంషాబాద్‌లో 169 దాఖలు
- వికారాబాద్ జిల్లాలో..రెండో రోజు 527 నామినేషన్లు

2 లో



పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా

## అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



పెద్దేముల్ మండల మంబాపూర్ నామినేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

- **పెద్దేముల్ మండలంలో నామినేషన్ క్లస్టర్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్**
- **అభ్యర్థుల ఖర్చు ఎప్పటికప్పుడు తీసుకోవాలి**

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః గ్రామ పంచాయతి ఎన్నికలు సజావుగా జరిగేల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్, మన్‌సాన్‌పల్లి, కందనెల్లి నామినేషన్ క్లస్టర్ సెంటర్‌లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పెద్దేముల్, గాజీపూర్ నామినేషన్ క్లస్టర్ సెంటర్‌లను డిప్యూటి కలెక్టర్ చంద్రకిరణ్‌లు పరిశీలించారు. అనంతరం నామినేషన్‌ల రికార్డునలు పరిశీలించారు. మన్‌సాన్ పల్లి క్లస్టర్‌లో మన్‌సాన్‌పల్లి, కొండాపూర్,

మిగతా 2లో

# జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోండి

- **ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు**
- **నిర్భయంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా దిశానిర్దేశం**

2 లో



# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**మొదటిపేజీ తరువాయి...**

హాల్‌ను సిద్ధం చేస్తున్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కోసం సమ్మిట్ నిర్వహించే ప్రాంగణం చుట్టూ ఆరు ప్రాంతాల్లో డిజిల్ జనరేటర్లు, మల, మూత్ర విసర్జనకోసం ఐదు చోట్ల టాయ్‌లెట్స్ సిద్ధం చేస్తున్నారు. మంచినీటి సరఫరా కోసం ఎక్కడిక్కడే వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి 10 హెచ్‌పి సామర్థ్యంతో కూడిన మోటర్లను అందుబాటలో ఉంచుతున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు..

వేడుకల ప్రారంభ, ముగింపు సమయంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అతిథులకు వివిధ కళారూపాలతో ఆహ్వానం పలికేందుకు ప్రముఖ కళాకారులను ఇక్కడికి రప్పిస్తుంది. అంతే కాకుండా సభా స్థలికి అనుకుని ఉన్న ఖాళీ ప్రదేశంలో డ్రోన్లు ప్రదర్శన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రవేశ ద్వారానికి ఎడమ వైపు కాన్వాయ్ పార్కింగ్, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లకు కేటాయించారు. ఇక కుడివైపు పోలీసు హెడ్ క్వార్టర్, మీడియా గ్యాలరీ, ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్యాలరీలను సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 3వ తేదీలోగా అన్ని పనులు పూర్తి చేసి నాలుగు, ఐదు తేదీల్లో ట్రయల్ రన్ నిర్వహించేందుకు సిద్ధం కావాలని ఆయా శాఖల అధికారులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పనులు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే మూడు అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లనుఏర్పాటు చేసింది. మరో నాలుగు రోజుల్లో మూడు కిలో మీటర్ల మేర ఉన్న ఓవర్‌హెడ్ లైన్లను తొలగించి వాటి స్థానంలో యూజీ కేముల్ వేయాలని నిర్ణయించింది. తూర్పు భాగంలో మూడు



హెలీప్యాడ్‌లను సిద్ధం చేసింది. మీర్‌ఖాన్‌పేట నుంచి అమెజాన్ సెంటర్ వరకు వచ్చి వెళ్లేందుకు రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చుతున్నారు.

మూడంచల భద్రత..

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్న వీఐపీ ప్రతినిధుల చుట్టూ 2500 మంది పోలీసులతో మూడంచల భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. సమ్మిట్‌కు ఫార్చ్యూన్-500 కంపెనీల నుంచి 600 మంది మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో మీర్‌ఖాన్‌పేట వేదిక అవుతోంది. సమ్మిట్ నిర్వహించే ప్రాంగణం చుట్టూ నిరంతర నిఘా కోసం వేయి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని పోలీసు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్దీకరణ, నియంత్రణ కోసం వేయి మంది ట్రాఫిక్ పోలీసుల సేవలను వినియోగించుకుంటున్నారు. సమ్మిట్ కార్యక్రమానికి 27 మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లతో ఏర్పడిన తొమ్మిది బృందాలు శుక్రవారం అదే ప్రాంతంలో సమావేశమయ్యారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండి ముషారఫ్ ఫారూఖీ, టీజీఐఐసీ ఎండి శశాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, డీసీపీ నారాయణరెడ్డితో సహా పలువురు ఉన్నతాధికారులు హాజరై, ఏర్పాట్లను సమీక్షించారు. సమ్మిట్‌కు లాండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రౌహౌండ్స్, డాగ్, బాంబుస్క్వాడ్స్, షీ టీమ్స్ హాజయ్యారు.

# నామినేషన్ల జోరు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల జోరు పందుకుంది. మొదటి విడతలో భాగంగా జిల్లాలో షాద్‌నగర్, రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్లలోని ఏడు మండలాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామాల్లో ఎన్నికల జోరు కనిపిస్తుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ వేయాల్సి ఉండగా.. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో శుక్రవారం రాత్రి వరకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సమయానికి ముందుగా నామినేషన్ హాల్లోకి చేరిన అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. రెండో రోజు 174 సర్పంచ్ స్థానాలకు 203, వార్డు స్థానాలకు 688 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు కలిపి మొత్తం 891 నామినేషన్లు దాఖలయ్యాయి.

**సర్పంచ్, వార్డు స్థానాల కోసం రెండో రోజు దాఖలైన నామినేషన్లు**

| మండలం | పంచాయతీలు | నామినేషన్లు | వార్డు స్థానాలు | నామినేషన్లు |
|---|---|---|---|---|
| ఫరూక్‌నగర్ | 47 | 55 | 410 | 133 |
| చౌదరిగూడ | 24 | 18 | 204 | 47 |
| కేశంపేట్ | 29 | 38 | 260 | 100 |
| కొత్తూరు | 12 | 17 | 110 | 80 |
| కొందుర్గు | 22 | 22 | 186 | 63 |
| నందిగామ | 19 | 24 | 170 | 96 |
| శంషాబాద్ | 21 | 32 | 190 | 169 |
| మొత్తం | 174 | 203 | 1,530 | 688 |

**వికారాబాద్ జిల్లాలో..**

**రెండో రోజు 527 నామినేషన్లు**

వికారాబాద్ జిల్లాలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ జోరందుకుంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 527 నామినేషన్లు దాఖలయ్యాయి. తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లో మొత్తం 262 గ్రామ పంచాయతీలు ఉండగా రెండో రోజు 178 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే 2,198 వార్డు సభ్యులకు గాను 349 నామినేషన్లు దాఖలయ్యాయి.

## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా

# అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**మొదటిపేజీ తరువాయి...**

చైతన్యనగర్, దుగ్గాపూర్. మంబాపూర్ క్లష్టర్‌లో మంబాపూర్, జనగాం, మారేపల్లి, మారేపల్లితండా. కందనెల్లి క్లష్టర్‌లో కందనెల్లి, రుక్మాపూర్, రెగోండి, గ్రామ పంచాయతీలు ఉన్నాయని మండల అధికారులు కలెక్టర్‌కు తెలియచేశారు. గ్రామ పంచాయతి ఎన్నికలు సజావుగా జరిగేల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నామినేషన్లు దాఖాలు చేసే సమయంలో ఏలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చుడాలన్నారు. అవసరానికి అనుగునంగా సిబ్బందిని పెంచుకోవాలని సూచించారు. నామినేషన్లు దాఖాలు చేసే క్రమంలో కావలసిన ధృవపత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియచేయాలని ఆయన తెలిపారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏమైన తప్పులు ఉంటే సరిచేసుకునే విదంగా అభ్యర్థులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చు వివరాలు ఎప్పటి కప్పుడు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలల్లో పోటి చేసే అభ్యర్థులకు వ్యయాలకు సంబందించి బ్యాంకుఖాతాలు ఉండాలని కలెక్టర్ సూచించారు.సర్పంచ్, వార్డు మెంబర్‌ల నిబందనలకు ఆనుగుణంగానే ఖర్చులు పెట్టాలనే విషయాలను అభ్యర్థులకు స్పష్టంగా తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. వారితో పాటు పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పాటు తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోండి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28):** జిల్లా ప్రజలు అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో ఆమె శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లాలోని పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడు దశల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తుపై అధికారులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 582 గ్రామాలలోని 608 పోలింగ్ లొకేషన్ లలో ఉన్న 4956 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు జరుగుతాయి అని, ఈ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, డబ్బు రవాణా జరిగే ఆస్కారం ఉన్నందున తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్.ఎస్.టి (%ూూ%) మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించాలని, నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలో శాంతికి విఘాతం కలిగించే పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎలక్షన్ సస్పెక్ట్స్ మరియు అనుమానితులను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయాలని ఆదేశించారు. అలాగే, గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుండి వెంటనే ఆయుధాలను డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలోని ప్రతి పోలింగ్ లొకేషన్‌ను స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందితో మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించడమే పోలీస్ శాఖ అంతిమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్‌పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్‌పి ఎన్.యాదయ్య, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్ గారు,జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రానికి ప్రగతి వెలుగు"

## - జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 28):**
రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే వేగంగా ముందుకు సాగుతున్నాయని మేడ్చల్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ,.. గత పది సంవత్సరాలలో సాగిన బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్రంగా విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, రాష్ట్ర వనరులను దుర్వినియోగం చేసి, వ్యక్తిగత లాభార్జనే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిందని ఆరోపించారు.

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని పేర్కొన్న శేఖర్, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేసిన నాయకులను ప్రజలు అధికారానికి దూరం చేశారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల విజయాన్ని చూసి, ప్రతిపక్ష నేతలు అబద్ధపు ప్రచారాలకు తెరలేపారని శేఖర్ విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పనులే తిరిగి కాంగ్రెస్ బలోపేతానికి నాంది పలుకుతాయని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయని ఆయన తెలిపారు. ఇవే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పార్టీ కోసం నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా గుర్తించి ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని శేఖర్ కోరారు. తద్వారా గ్రామాల ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



నాగారం ఉన్నత పాఠశాల్లో స్కూల్ లెవెల్ పోస్ట్ మీటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసి రాములు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసానికి మరియు వాళ్ల శరీర దృఢత్వానికి స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థులకు చాలా అవసరమని సూచించారు. పాఠశాల పిడి పాండురంగారెడ్డి విద్యార్థులకు వాలీబాల్ కో కో కబడ్డి మొదలగు ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనజ రామిరెడ్డి,రాజ్యలక్ష్మి, మాలోత్ సాహెబ్ రఘు, వీవీలు ఆల్క స్వప్న, శ్రీవిద్య పాల్గొన్నారు... **కీసర,మేజర్ న్యూస్:**

# ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన

- నిర్మాణ విస్తరణ 400 స్క్వేర్ ఫీట్ తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ మించకుండ విస్తరణలో నిర్మాణం
- మధ్యవర్తులను ఆశ్రయించొద్దు... మోసపోవద్దు...
- హౌసింగ్ ఏఈ బొల్లం గణేష్





**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( నవంబర్ 28):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించ డమే ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ ఏఈ బొల్లం గణేష్ అన్నారు. శుక్రవారం తాండూరుమండలం, తాండూరు పట్టణంలోని ఇందిరమ్మ కమిటీ అధికారుల తో, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన ఆదేశాల అనుసారంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. 4 00చదరపు గజాలు తగ్గకుండా 600 చదరపు గజాలు మించకుండా ఇంటి నిర్మాణం చేపట్టి జియో టాక్ ఆప్ ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోవద్దని లబ్ధిదారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల హాస్టల్ సందర్శన...

## సమస్యలను అడిగి తెలుసుకున్న బాలల పరిరక్షణ కమిషన్ మెంబర్ సరిత



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్28):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టల్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి కమిషన్ సభ్యులు గోగుల సరిత, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినులతో మాట్లాడుతూ వసతి సౌకర్యాలు భోజన నాణ్యత,భద్రతా,మౌలిక సదుపాయాల లభ్యత వంటి అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కావల్సిన అవసరాల గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు బండారి రవీందర్,మహ్మద్ మజర్,నాగరాజు,మహిళా నాయకులు శ్రీలత భద్రు నాయక్,వెంకటేష్ యాదవ్, బత్తి సుమిత్ పాల్ రెడ్డి,సుధాకర్,సందీప్ నేత తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో రెండవ రోజు సర్పంచ్‌కు -40, వార్డు సభ్యులకు 87 నిమినేషన్లు

## - నామినేషన్ క్లస్టర్ వద్ద ఎస్ఐ శంకర్ గట్టి బందోబస్తు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః**
గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియలో భాగంగా పెద్దేముల్ మండల పరిదిలోని తోమ్మిది క్లష్టర్‌లలో రెండవ రోజు శుక్రవారం సర్పంచ్‌కు 40 నామినేషన్లు, వార్డు సభ్యులకు 87 నామినేషన్లు వచ్చాయని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. మొదటి రోజు సర్పంచ్‌కు 27, వార్డు సభ్యులకు 25 వచ్చాయని రెండవ రోజుతో కలపుకోని మొత్తం 67 సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు112 నామినేషన్‌లు వచ్చినట్లు అధికారులు తెలియచేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటలు దాటిన నామినేషన్లు కొనసాగాయి. నామినేషన్ క్లష్టర్‌ల వద్ద ఏలాంటి గోడవలు జరుగకుండా పెద్దేముల్ ఎస్ఐ శంకర్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం పెద్దేముల్, నాగులపల్లి, మంబాపూర్, నర్సపూర్, ఇందూరు, కందనెల్లి, రుక్మాపూర్, మారేపల్లి, కొండాపూర్‌తో పాటు పలు గ్రామాల సర్పంచ్ , వార్డు సభ్యులు నామినేషన్లు వేశారు.



పెద్దేముల్‌లో నామినేషన్ వేస్తున్న గోపాల్‌పూర్ సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల



ఇందూరుల్లో నామినేషన్ వేస్తున్న పద్మమ్మ



నామినేషన్ క్లష్టర్ వద్ద పోలీస్ బందోబస్తు

## బేగరికంచ రైతులకు భూపరిహారం చెల్లించాలి :సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా

కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): మండలంలోని బేగరికంచ గ్రామ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి మెరుపు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం సర్వేనంబర్ 145,120 నుండి భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా ఇటాచ్ యంత్రాలతో చదును చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ భూములు సేకరించిన అన్నోజిగూడ, తిమ్మాపూర్ రైతులకు ఇచ్చిన పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కారక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామచందర్, మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్, డిల్లీ వెంకటేష్, డిల్లీ కృష్ణ, డిల్లీ చంద్రయ్య, పూరెనుక శివకుమార్, నర్సింహ, పిట్టల చంద్రయ్య, రాములు,జంగయ్య, సరళ, భద్రకా, యాదమ్మ, శంకరమ్మ, సుమిత్ర, డిల్లీ శివ, యాదగిరి ఎస్ఎఫ్ఐ నాయకుడు లిఖిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

▶▶ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ▶▶ స్థానిక ఎన్నికల్లో బీసీల సత్తా చూపించాలి ▶▶ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం మండల అద్యక్షుడు చీరాల రమేష్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్‌తో పాటు, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ) పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వైఫల్యాలు, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో , సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

★ స్థానిక ఎన్నికల్లో బీసీల సత్తా చూపించాలి :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చూపించాలని భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్ పిలుపునిచ్చారు. బీసీలను నమ్మించి నట్టేటముంచిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలన్నారు. బీసీల ద్రోహి కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ వైస్ చైర్మెన్ దండేట్కర్ రవి, మాజీ ఎంపీపీ నర్మద, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ సికిందర్ రెడ్డి, నాయకులు అండెం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనిత, సుకన్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**– శంషాబాద్ డిసిపి బి రాజేష్**



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 28): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని శంషాబాద్ డిసిపి బి రాజేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ భవనంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీంగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసిపి వెంట షాద్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై రవీందర్ నాయక్‌లు ఉన్నారు.

# జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిద్దాం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం మహాత్మా జ్యోతిరావుపూలే ఎన్నో పోరాటాలు చేశారని సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొల్డా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్(సొసైటి ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణెలో ప్రారంభించారని, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించన దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఈ దంపతులు నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సక్రటరీ మాచన్‌పల్లి రాంచెందర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, సంఘం సభ్యులు బ్యాగరి శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, బ్యాగరీ భాస్కర్, సున్నపు నర్సింలు, మల్లేష్, ఎర్రవల్లి రామకృష్ణ, బ్యాగరి డానియల్, నాయకులు జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**42శాతం బి.సి. రిజర్వేషన్లు ఎక్కడ**



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః బి.సి డిక్లరేషన్ పేరుతో 42శాతం రిజర్వేషన్లు క ల్పిస్తామని నమ్మబలికి బి.సీల ఓట్లను కాంగ్రెస్ కొల్లగొటిందని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూలిపాల అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బి.సి. రిజర్వేషన్‌లపై ప్రజలను చైతన్య పరిచేందుకు శుక్రవారం బైక్ ద్వారా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్నాంపూర్ పాఠశాల వద్ద ప్రచారం మొదలు పెట్టి అల్కాపూర్ చింతచెట్టు, యోగా సర్కిల్ గుండా పుప్పాలగూడ ఎల్ఐసి కాలనీ, ఆంధ్రబ్యాంక్ కూడలి, మర్రిచెట్టు మీదుగా పంచవటి కాలనీ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి డిక్లరేషన్ పేరుతో 42శాతం రిజర్వేషన్లు క ల్పిస్తామని నమ్మబలికి ఇప్పుడు రిజర్వేషన్లు కేవలం 17 శాతం మాత్రమే పరిమితం చేయడం సరియైనది కాదన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, బుద్ధోలు బుబు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, విఠల్, మల్లేష్, భాను చందర్, సుమనళిని, మల్యాద్రి నాయుడు, నరేష్, సంతోష్, ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్‌చారి, షాంలెట్ రేఖ, బిందు తదితరులు పాల్గొన్నారు.




# ఏకగ్రీవ గ్రామపంచాయతిలతో అందరికి మేలు

▶▶ గత ఎన్నికల్లో కడ్తాల్ మండలంలో 5 జి.పిలు ఏకగ్రీవం చేయడం జరిగింది ▶▶ ఎన్నికల్లో పోటాపోటీ ఖర్చులతో అభ్యర్థులకు భారం పెరిగి గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది ▶▶ ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): గ్రామపంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవులకు పోటాపోటీ ఖర్చులు చేసి ఇబ్బందులు పడకుండ ఆయా స్థానాలను ఏకగ్రీవం చేసుకుంటే ఖర్చులు తగ్గి అవే నిధులు గ్రామపంచాయతిల అభివృద్ధికి ఉపయోగపడతాయని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి సభ్యులు, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఎన్నికలు వద్దు ఏకగ్రీవాలే ముద్దు అని, ఈ దిశలో ఓటర్లు, పోటీలో నిలిచే అభ్యర్థులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలంలో శుక్రవారం ఆయన ఓటర్లు, సర్పంచ్, వార్డుసభ్యుల ఆశావాహులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలువాలన్న పట్టుదలతో పోటాపోటికి పోవడం వల్ల ప్రధానంగా బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడడమే తప్ప ప్రయోజనం వుండదని సూచించారు. తమ గ్రామ పంచాయతీలో నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని ఏకగ్రీవంగా ఎంచుకోవడంతో ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గత సాధారణ ఎన్నికల్లో కడ్తాల్ మండలంలో 5 గ్రామపంచాయతీలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఏకగ్రీవం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కూడ అదే మాదిరిగా గ్రామపంచాయతీలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసుకొని అన్నదమ్ముల్లాగా ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని దశరథ్‌నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశావాహులు, ఆయా గ్రామాలు, తాండాల నాయకులు పాల్గొన్నారు.

## సిద్దన్న మడుగు తండాల్లో సర్పంచ్- వార్డు సభ్యుల

# ఏక గ్రీవంకు అమోదం

● రాథోడ్ విజయ్‌కు రెండున్నర - హీరాసింగ్ చౌహన్‌కు రెండున్నర సంవత్సరాలు ● సర్పంచ్‌గా ఒప్పందం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః పెద్దేముల్ మండలంలో పలు గ్రామ పంచాయతి సర్పంచ్‌ల స్థానాలు ఎన్నికల్లో ఏక గ్రీవం మాటే వినిపిస్తుంది. గ్రామ సర్పంచ్ – వార్డు సభ్యుల ఏక గ్రీవం అయితే ఆ పంచాయతీలకు ప్రభుత్వం నుండి ప్రత్యేక పోత్సహాకాలు వస్తాయన్న ఆశతో ప్రజలంత ఏకమవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఏక గ్రీవ పంచాయతీలకు అభివృద్ధికి వెయ్యి లోపు జనాబా ఉంటే రూ. 10వేల నజరాన ఇస్తామని ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. ఈ నిధులను ఎమ్మెలే కోటా కింద మంజురు ఇస్తానని హమి ఇచ్చారు. దీంతో శుక్రవారం పెద్దేముల్ మండల సిద్దన్న మడుగు తండాల్లో గ్రామ పెద్దలు, యువకులు ఏకమై ఏ పార్టీ ప్రమేయం లేకుండా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను ఏక గ్రీవంగా చేసుకోవాలని నిర్ణయించు కున్నారు. మాజీ సర్పంచ్ మీనాక్షీ, సంతు నాయక్, బావ్ సింగ్,లక్ష్మన్, రెడ్డి నాయక్, శంకర్, చందర్, హరిలాల్, పావరావ్, మనీసింగ్, గోర్ర్యా,మల్లెశ్, కన్‌రామ్, వినోద్, గోబ్ర్యా,ఆకాష్, గుండిరావ్, ఆక్షయ్, రాహుల్‌తో పాటు పలువురు గ్రామ ప్రజల సమక్ష్యంలో గ్రామ పెద్దలు రాథోడ్ విజక్‌కు రెండున్నర సంవత్సరాలు సర్పంచ్‌గా, హీరాసింగ్ చౌహన్‌కు రెండున్నర సంవత్సరాలు సర్పంచ్‌గా నిర్ణంచారు. మొదటగా రాథోడ్ విజయ్‌కు, తరువాత హీరాసింగ్ చౌహన్‌కు ఒప్పందాలు చేసుకున్నారు.



పెద్దేముల్ మండల సిద్దన్న మడుగుతండాల్లో సర్పంచ్‌ను ఏక గ్రీవంగా ఎంపిక చేసుకుంటున్న గ్రామ పెద్దలు, యువకులు



రాథోడ్ విజయ్



హీరాసింగ్ చౌహన్




ఒప్పందాల ప్రకారం సర్పంచ్ పదవులు చేసుకోవాలని గ్రామ పెద్దలు ఇరువుకిరి తెలియచేశారు. దీంతో సిద్దన్న మడుగుతండా వాసులు శనివారం పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలోని ఎన్నికల కౌంటర్‌లో ఒకే అభ్యర్థి సర్పంచ్, వార్డు సభ్యులు నామ్‌నేషన్‌లు వేయడం జరుగుతుందని గ్రామస్థులు తెలియచేశారు. అదేవిదంగా పెద్దేముల్ మండలంలోని దుగ్గాపూర్, ఆత్కూర్, మన్‌సాన్‌పల్లి గ్రామాలల్లో సర్పంచ్ పదవిని ఇనాన్‌మస్ చేసే ఆలోచనలో ఆయా గ్రామాల ప్రజలు ఒక్కతాటి పైకి వస్తున్నట్లు తెలస్తుంది. గ్రామాలు సర్పంచ్ పదవిని ఏక గ్రీం చేస్తే ప్రభుత్వం ఇచ్చె నజరానతో గ్రామాలు అభివృద్ది చెందవచ్చని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

**ఎన్నికలు లేకుండా గెలపిస్తే రూ.30 లక్షలు...**

పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామ పంచాయతి జనరల్ కావడంతో నాగులపల్లి గ్రామానికి చెందిన యాదవ్‌రెడ్డిపంచాయతి ఎన్నికల్లో ఓటింగ్ లేకుండా తనను గెలపిస్తే గ్రామానికి రూ. 30లక్షల ఇస్తానని సంచలన ప్రకటన చేశాడు. పంచాయతి ఎన్నికల్లో తనను ఏక గ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 30లక్షల నిధులు గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో

# నాణ్యమైన వైద్యం అందించాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః** ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు కాబడి అల్లోపతి వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, ప్రతినిధులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గ దర్శకాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు కాబడి అల్లోపతి వైద్య సేవలు మరియు ల్యాబ్ సర్వీసెస్ అందిస్తున్న ప్రైవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీస్ వారు రోజువారీగా వారు అందించిన సేవలను మరియు పేషంట్ వివరాలను ఎచ్‌ఎంఐఎస్ పోర్టల్ నమోదు చేయాలన్నారు. ఆసుపత్రి లేదా ల్యాబ్ లలో ఉన్న మౌలిక సౌకర్యాలు, వైద్యులు మరియు సిబ్బంది వివరాలు ఎచ్‌ఎంఐఎస్ పోర్టల్ ప్రతి నెల నమోదు చేయాలని సూచించారు. ఈ విధంగా నమోదు చేయడం వలన జిల్లాలో తరచుగా వస్తున్న వ్యాధులు అందుకు తీసుకోవాల్సిన



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి

జాగ్రత్తల గురించి ఒక ప్రణాళిక ప్రకారం పని చేయడానికి వీలు కలుగుతుందని అన్నారు. అన్ని ఆసుపత్రిల వారు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీలు చేసి గుర్తించి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జరిమానా, సీజ్ చేయడం తో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐఎచ్‌ఐపి మరియు ఎచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాల్సిన వివరాలు అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎచ్‌ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గోపాల్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మహేష్ కుమార్, ఆఆఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

## మహాత్మా జ్యోతిబాపూలే 135వ వర్ధంతి

● నివాళులర్పించిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః** భారతదేశంలో రాచరిక వ్యవస్థను మరిచిపోయే విధంగా ప్రజాస్వామ్యానికి పునాదులు వేసే దిశగా ఆయన ఆలోచన విధానంతో ఎన్నో సంస్కరణలు ఈ దేశానికి అందించినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని నివాళులర్పించిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ ఎమాదిగ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే 135 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆయన వల్లే ఈ దేశంలోని శూద్రులు, బడుగు బలహీన, వర్గాలు అక్షరం నేర్చుకోవడానికి అవకాశం దొరికిందన్నారు. ఈ కార్యక్రమంలోయం ఆర్ పి యస్ నాయకులు బొంపల్లి వెంకటేష్ మరియు, బొంపల్లి గ్రామ అధ్యక్షులు మల్లేష్ టి శ్రీనివాస్ కొనగల నర్సింలు, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ




**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః** జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రాథమిక పాఠశాల గంజిపల్లి తండా నందుస్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్‌గా డిఇఓగా, విద్యాధికారిగా ప్రధానోపాధ్యాయులుగా, తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోయారు. అలాగే ఉపాధ్యాయులుగా చాలా చక్కగా టి ఎల్ ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేశారు. అలాగే పి టి లుగా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ... నిజజీవితంలో మీరు ఎన్నుకున్న ఈ యొక్క వృత్తిని చేపట్టాల్సిందిగా ఆదిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించారు. అలాగే చిన్నప్పటి నుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకిత భావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరినీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యా యులు లాల్య నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ,ఉపాధ్యాయులు కన్నయ్య కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యానాయక్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 28):** కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల నాయకులు చంద్రభూపాల్ రావు, వంశీధర్ రెడ్డి, యాదయ్య, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మైసిగండి ఆలయహుండీకి రూ.15.16 లక్షల ఆదాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ శివాలయరామాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా తూర్పు విభాగ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈసందర్భంగా గడిచిన 92 రోజులకు గాను భక్తుల నుండి అమ్మవారి ఆలయ హుండీకి 15లక్షల 16వేల 435 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చక ఉద్యోగులు ఆర్.పి భాస్కర్, అరుణ్, బి. చంద్రయ్య, కృష్ణ , రాములు, శ్రీనివాసులు, పత్య నాయక్ ,హర్షవర్ధన్, వెంకటేష్ , బీబీచారి, శ్రీను, అన్నపూర్ణ సేవా ట్రస్ట్, కెనరా బ్యాంకు సిబ్బంది రాజేష్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మజ్యోతి బా ఫూలే ఆశయాలను సాధించాలి

▶▶ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ▶▶ కందుకూరులో పూలే వర్ధంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 28):కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనుభావుడు,స్త్రీలు చదువుకోవల్సిందేనని పట్టుబట్టి ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త బడుగుబలహీనా వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే అని రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య అన్నారు.పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల అధ్యక్షులు బండ అంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పూలే నిమ్నజాతి కులాలను త్రాగునీటికోసం బావిదగ్గరకు రానిచ్చేవారుకాదని,భర్త చనిపోతే భార్యను కూడా చితిలో వేసేవారని,దానిని నిర్మూలించడానికి సతీ సహగమనం పోరాటం చేశారన్నారు. ఆదివత్యమూలాలను ప్రశ్నిస్తు,భారత దేశంలో సామాజిక అసమానతలు తొలిగించడానికి ఎంతో కృషి చేశారని అన్నారు.బడుగుబలహీన వర్గాలకోసం ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలు జనాభ దామాషా ప్రకారం రావల్సిన 42 శాతం రిజర్వేషన్లు స్థానిక ఎన్నికల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, పూల ఆశయ సాధనలు తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్రంలో వెలువడిన స్థానిక ఎన్నికల్లో కొన్ని మండలాలలో బీసీలకు ఒక్క సర్పంచ్ అభ్యర్థిని కేటాయించ లేదని, బీసీలు ఎక్కువ ఉన్న గ్రామపంచాయితీలలో బీసీ వార్డు సభ్యులు లేక పోగా ఒకటి రెండు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఇలా ఎన్ని రోజులు బీసీలపై వివక్ష చూపుతారని అడిగారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్, కోశాధికారి అక్కెనపల్లి శ్రీనివాస్, కార్యదర్శి తోకల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల ప్రధానకార్యదర్శి కొర్ని సురేందర్ ముదిరాజ్, కళ్యాణ్ కార్ వరణ్, శ్రీశైలం యాదవ్, మోటె రమేష్,పాముల కృష్ణ, కందాడి నర్సింహా, సరికొండ శ్రీశైలం, ఎగ్గిడి నర్సింహా, గిలికత్తుల దేవేందర్ గౌడ్, దూస వెంకటేష్, సరికొండ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలేను స్మరించుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28):మహాత్మా జ్యోతిరావుపూలేను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పూలే అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం తన జీవితం అంకితం చేశారన్నారు. పూలే సమాజసేవ అనిర్వచనీయమని, సమానత్వభావనకు ఆయన చేసిన కృషి దేశానికి దిశానిర్దేశం చేసిందన్నారు. ఆయన ఆశయాలను పాటిస్తూ ప్రజలకు సేవ చేయడమే భావిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, మాణిక్యరెడ్డి, శర్వలింగం, కుమార్‌గౌడ్, మిట్ట రంగారెడ్డి, కృష్ణారెడ్డి, పత్తి సత్యనారాయణ, చీర శ్రీనివాస్, ఆశోక్, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, మిట్టు, మహేందర్, రుషికేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, జయసింహరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, రాంచెంద్రయ్య, లక్ష్మినారాయణ, పెద్దోళ్ల కృష్ణ ,మధుకర్‌రెడ్డి, పాగా వెంకటేశ్, అల్లాడ అభిషేక్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# బికెఆర్ సహాయాన్ని మరువని జానపద కళాకారిణి శ్రీదేవి

▶▶ జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయానికి తన జానపద డాన్స్‌తో ఆకట్టుకున్న శ్రీదేవి ▶▶ మాడ్గుల మండలం కూభ్యతాండలో చిన్నతనంలోనే తల్లిదండ్రిని కోల్పోయిన కళాకారిణికి పడమటితాండకు చెందిన అమ్మమ్మ, తాత వద్దనే బాల్యజీవితం ▶▶ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హోబ్లానాయక్ వినతితో శ్రీదేవి చదువు, పెళ్ళికి సహాయసహకారం అందించిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ▶▶ జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో నవీన్‌యాదవ్ గెలుపు అనంతరం తన ఎదుగుదలకు బికెఆర్ అందించిన సహాయాన్ని కొనియాడిన కళాకారిణి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డాన్స్ ద్వారా ఆకట్టుకున్న కళాకారిణి శ్రీదేవి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో " అన్నా నీకు బాదెందుకే.. అన్న పాటకు డాన్స్ చేసి పాపులర్ అయిన కళాకారిణి శ్రీదేవి మాడ్గుల మండలం కూభ్యతాండకు చెందిన గిరిజన దంపతులు నేనావత్ సాంబనాయక్, శాంతిల కుమార్తె. అయితే తన తల్లిదండ్రులు అనారోగ్యంబారినపడి సుమారు రెండు దశాబ్దాల కిందట మృతిచెందగా ఆమెతో పాటు తన తోబుట్టువులతో కలిసి మండల పరిధిలోని పడమటితాండకు చెందిన తాత హోబ్లానాయక్ వద్దనే బాల్య జీవితం వెల్లదీస్తూ విద్యాభ్యాసంతో పూర్తిచేసింది. ఈ క్రమంలో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన హోబ్లానాయక్ తమ మనువరాలు శ్రీదేవి చదువుతో పాటు వివాహానికి సహాయం అందించాలని దశాబ్దాల కాలంగా మండలంలోని కాంగ్రెస్ శ్రేణులకు అండగా ఉంటున్న ఆమనగల్లు పూర్వపు పంచాయతిసమితి అధ్యక్షులు, మాడ్గుల మాజీ ఎంపిపి దివంగత భట్టు రుక్మారెడ్డి కుమారుడైన ప్రస్తుత మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలను ఆశ్రయించడంతో స్పందించిన ఆయన సహాయసహకారంతోనే విద్యాభ్యాసం పూర్తిచేసి, వివాహం చేసుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం ఇటీవల పలు ఇంటర్వ్యూలలో శ్రీదేవి వెల్లడించింది. జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యేగా నవీన్‌యాదవ్ గెలుపులో కీలకభూమిక పోశించిన శ్రీదేవి తన ఎదుగుదలకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహాయ సహకారాలే కారణమని పలు ఇంటర్వ్యూల ద్వారా ఆమె వెల్లడించడాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులంతా స్వాగతిస్తున్నారు.ఇదిలా వుండగా కళాకారిణి శ్రీదేవి కుటుంబ నేపథ్యం గురించి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిని శుక్రవారం మేజర్‌న్యూస్ వివరాలు అడుగగా పడమటితాండకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు హోబ్లానాయక్ మనుమరాలు శ్రీదేవి కూభ్యతాండలో తన తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందినప్పటికి అధైర్యపడకుండ కృషి, పట్టుదలతో ఎదిగి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో తన జానపద డాన్స్ ద్వారా అందరిని ఆకట్టుకున్నదని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన గిరిజన మహిళ శ్రీదేవికి తాను చేసిన సహాయం చిన్నదే అయినప్పటికి దానిని ఆమె మరువకుండ నేటికి గుర్తుచేయడం ఆనందంగా వుందని తెలిపారు. కళాకారిణిగా ఎదిగిన శ్రీదేవిని తొందరలోనే మండలానికి ఆహ్వానించి పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా సత్కరించనున్నట్లు బికెఆర్ వెల్లడించారు.



కళాకారిణి శ్రీదేవి కుటుంబనేపథ్యం వివరిస్తున్న ఏఎంసి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
★ బోడకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కార్యదర్శి రావుల జంగయ్యతో కలిసి బోడకొండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం యాదయ్య మాట్లాడుతూ.. గత వానాకాలం యాసంగిలో కొనుగోలు చేసిన సన్న ధాన్యానికి నెలలు గడిచినా ఇప్పటివరకు బోనస్ చెల్లించలేదన్నారు. రైతులకు బోనస్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

## సుల్తానపల్లి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : సుల్తాన్ పల్లి గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాటకారి వెంకటేష్ ముదిరాజ్, వై.సుధాకర్, వై. నరసింహ, కే. నరసింహ, వై శేఖర్,టీ ప్రవీణ్ వై అక్షయ్ సుల్తాన్ పల్లి మాజీ సర్పంచులు యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, దండు ఇస్తారి గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు గ్రామస్తులు పాల్గొ న్నారు. ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేం ద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథ కాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు.

# రెండో రోజు సర్పంచ్‌కు 22, వార్డు సభ్యులకు 63 నామినేషన్లు



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 28): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి రెండో రోజు శుక్రవారం సర్పంచ్‌కు 22, వార్డు సభ్యులకు 63 నామినేషన్లను అందజేశారు.ముట్పూర్ గ్రామానికి సంబంధించి వార్డు సభ్యులకు 5నామినేషన్లు, రేగడి చిల్కమర్రి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, వార్డు సభ్యులకు 5 నామినేషన్లు, టేకులపల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, ఉత్తరాస్‌పల్లి గ్రామానికి సంబంధించి వార్డు సభ్యులకు 10 నామి నేషన్లు, భైరంపల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషన్, వార్డు సభ్యులకు 10 నామినేషన్లు, చిన్నఎల్కిచర్ల గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 4 నామినేషన్లు, పర్వతాపూర్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 4 నామినేషన్లు, వార్డు సభ్యులకు 10నామినేషన్లు, వెంకిర్యాల గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 3 నామినేషన్లు, వార్డు సభ్యులకు 2 నామినేషన్లు, కొందుర్గు గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 3 నామినేషన్లు, వార్డు సభ్యులకు 8నామినేషన్లు, లాలాపేట్ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషను, వార్డు సభ్యులకు 1 నామినేషన్,తంగళ్లపల్లి గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 1 నామినేషను, వార్డు సభ్యులకు 8 నామినేషన్లు, గంగన్నగూడ గ్రామానికి సంబంధించి సర్పంచ్‌కు 3నామినేషన్లు, వార్డు సభ్యునికి 10 నామినేషన్లు, శ్రీరంగాపూర్ గ్రామానికి సంబంధించి వార్డు సభ్యునికి 1 నామినేషన్,మొత్తం సర్పంచ్‌కు 22 నామినేషన్లు, వార్డు సభ్యులకు 63 నామినేషన్లు అందాయని అధికారులు తెలిపారు.

# "ఆత్మనిర్భర్ భారత్ 2047లక్ష్యసాధనకు కీసరలో స్వదేశీ ఉద్యమానికి ఊపిరి"

● పవన్ గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు కరపత్రాలు, పాఠశాలల్లో వందేమాతరం, వ్యాసరచన పోటీలు



**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్ 28):** దేశాన్ని 2047 నాటికి సంపూర్ణ స్వావలంబనతో అభివృద్ధి చెందిన అగ్రదేశంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో కీసర మండలంలో స్వదేశీ ఉద్యమానికి బిజెపి నాయకులు శ్రీకారం చుట్టారు. మండల ఆత్మనిర్భార్ భారత్ 2047 కన్వీనర్ ఉట్కూరి పవన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన గడపగడపకు స్వదేశీ ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కల్పించేందుకు కరపత్రాల పంపిణీ చేపడుతున్నట్లు ఆయన కీసరలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ఉద్యమంలో భాగంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం గీతాన్ని పూర్తి స్థాయిలో ఆలపించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తామని పవన్ గౌడ్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనలో భాగస్వాములను చేసేందుకు స్వదేశీ వస్తువులు వినియోగించాల్సిన ప్రాధాన్యంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. దేశపు జీడీపీ వృద్ధికి, ఆర్థిక బలోపేతానికి మనం తయారు చేసుకున్న వస్తువులు మనమే వాడాలన్న నినాదంతో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, దేశభక్తి, స్వావలంబన భావనలను పెంపొందిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో స్వదేశీ అంశాల తో ర్యాలీలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతామని నాయకు లు పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజలందరూ తమ బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి, దేశాభివృద్ధికి తోడ్పడాలని పవన్ గౌడ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్, రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, బోడ శ్రీనివాసరావు, దొబ్బల శ్రీశైలం, కోల శ్రీనివాస్ యాదవ్, గోసుల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారు..

● హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు.. ● మాజీ పైలెట్ రోహిత్ రెడ్డి







**తాండూర్ రూరల్, మేజర్న్యూస్ (నవంబర్ 28):-** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ లో సంగెం కాలాన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు అని తెలిపారు. గౌతాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులను కలిసి టిఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థికి మద్దతు పలకాలని టిఆర్ఎస్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ్, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రత్నాకర్, సునీల్, శకుంతల పలువురు బీఆర్ఎస్ నాయకులు బోయిని నరసింహులు, శ్రీశైలం, కిష్టప్ప, గోపాల్ సిందే, మైబ్యూబ్, పాల్గొన్నారు.

# కష్టకాలంలో కలిసొచ్చిన చేయూత

● షఫీకి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ2.40 లక్షల సాయం

● ప్రజల పట్ల బాధ్యత చాటుకున్న వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28):**
బోడుప్పల్ అశోక్ నగర్కు చెందిన మొహమ్మద్ షఫీ కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ, ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2,40,000/ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అవసరమైన పత్రాల సమీకరణ నుంచి, ఫైల్ ప్రాసెసింగ్ వరకూ మొత్తం ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షించి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును షఫీ తండ్రి మొహమ్మద్ మొయినుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి, ఏ పార్టీ, ఏ మతం, ఏ వర్గం అనే తేడా లేకుండా సహాయం అందేలా పనిచేయడం తమ బాధ్యత అని తెలిపారు.షఫీ కుటుంబ సభ్యులు వజ్రెష్ యాదవ్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ...సంక్షోభ సమయంలో ఈ సహాయం తమకు పెద్ద సహాయకరంగా ఉందని, త్వరలో షఫీ పూర్తిగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబెర్ ముజీబ్, మజార్, యాకూబ్, ఖాదర్,ఉస్మాన్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కాపాడుకుంటా...

మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్28)**
కాంగ్రెస్ నేతలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాపాడుకుంటానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం తూము కుంట మున్సిపాలిటీ 7వ వార్డ్ కు చెందిన నాయకులు మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ద్వారకాపురి కాలనీ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, ట్రెజరీ ఆనంద్, శ్రీనివాస్, బాలాజీ కాలనీ ప్రెసిడెంట్ ప్రవీణ్, గాలి రెడ్డి,సదా, విక్రమ్ రెడ్డి,మన్నే మల్లేష్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేష్ యాదవ్కి శుభాకాంక్షల వెల్లువ




**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 28):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ను పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, బొడిగే కృష్ణగౌడ్, కొంపల్లి వెంకటేష్ గౌడ్ గురువారం అయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనునిత్యం ప్రజలకు సేవలందిస్తున్న తోటకూర వజ్రేశ యాదవ్ రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్దం అంజిరెడ్డి, గున్నాల అశోక్ రెడ్డి, పీసర్ల సత్తిరెడ్డి, బద్దం జంగారెడ్డి, గట్టు సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 28):**
జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల్కచర్ల మండల నాయకులు, యువజన సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో.మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలుకు మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే చూపించిన బాటలో నేటి యువత పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగు వెంకటయ్య గౌడ్, బృంగి హరికృష్ణ, జానకిరామ్, మాలే కృష్ణయ్య గౌడ్, పీరంపల్లి రాజు, నాగని వెంకట్రాములు, గాదె మైపాల్, కాటన్ పల్లి అంజిలయ్య చిన్నయ్య చారి, జే. వెంకటయ్య, నాగని బిచ్చయ్య, శ్రీనివాస్ రాథోడ్, గుడాల వెంకటేష్, రాఘవేంద్ర చారి తదితరులు ఉన్నారు.




నందిగామ మండలపరిషత్ కార్యాలయం

# నందిగామ మండలంలో 2వ రోజు సర్పంచ్ పదవులకు 24 నామినేషన్లు

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): సాధారణ ఎన్నికల్లో భాగంగా నందిగామ మండలంలోని 19 గ్రామపంచాయతిల పరిధిలో రెండో రోజు శుక్రవారం సర్పంచ్ పదవులకు 24 నామినేషన్లు దాఖలైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సహాయ ఎన్నికల అధికారిణి సుమతి తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 5 క్లస్టర్లలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటుచేయగా మొదటి క్లస్టర్‌లో నందిగామలో ఒకరు, నర్సప్పగూడలో ఇద్దరు, అప్పారెడ్డిగూడలో ముగ్గురు, అంతిరెడ్డిగూడలోఒకరు మొత్తంగా 7మంది సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారిణి తెలిపారు. అదేవిధంగా రెండో క్లస్టర్ పరిధిలో రంగాపూర్‌లో ఒకరు, చాకలిదానిగుట్టతాండలో ఒకరు, మేకగూడలో ఇద్దరు మొత్తంగా నలుగురు సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె వివరించారు. అదేవిధంగా మూడవ క్లస్టర్ పరిధిలోని వెంకమ్మగూడలో నలుగురు, ఈదులపల్లిలో ఒకరు, మోత్కులగూడలో ఒకరు మొత్తంగా 6మంది సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయగా 4వ క్లస్టర్ పరిధిలోని శ్రీనివాసులగూడలో సర్పంచ్ పదవికి ఒకరు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపిడిఓ వివరించారు. అదేవిధంగా 5వ క్లస్టర్ పరిధిలోని చేగూర్‌లో ఇద్దరు, బుగ్గోనిగూడలో ముగ్గురు, తాళ్ళగూడలో ఒక్కరు మొత్తంగా 6మంది సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఈనెల 27, 28 తేదిలలో మండల వ్యాప్తంగా 19 గ్రామపంచాయతిలలో సర్పంచ్ పదవులకు 40మంది నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారిణి సుమతి వెల్లడించారు.



## నామినేషన్ ప్రక్రియ తప్పులు, పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలి..

### -ట్రైనీ కలెక్టర్ చంద్ర కిరణ్






తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28 ):సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ ప్రక్రియ తప్పులు, పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలని వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ చెంద్ర కిరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండలం గౌతపూర్ ఎంపీడీవో విశ్వ ప్రసాద్ తో కలిసి నామినేషన్ల ప్రక్రియను క్లస్టర్ల వారిగా పరిశీలించారు. అనంతరం అధికారులతో జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ మాట్లాడుతూ... అవసరానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవాలని, నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా అభ్యర్థులకు సహకరించాలని ట్రైనింగ్ కలెక్టర్ సూచించారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు.గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి బ్యాంకు ఖాతలు ఉండాలని ఆయన సూచించారు.సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చులు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. వారితోవారితో ఎన్నికల రిటైరింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఫక్రోజి,వీరప్ప ఉన్నారు.

## పోలింగ్ బ్యాలెట్ బాక్సులను పరిశీలించిన అధికారులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 28): మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో ఉన్న మహిళా సమాఖ్యా భవనంలో ఉన్న బ్యాలెట్ బాక్సులను శుక్రవారం ఎంపివో విజయ్‌కుమార్ పాల్, సూపరిడెంట్ ఎం గణపతి పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులను సిబ్బందితో శుభ్రం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నిలకు సంబంధించి, మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయితీలో మొత్తం 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలాన్ని 6 క్లస్టర్లుగా విభజించి, 10 రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ముగ్గురు జోనల్ అధికారులను, 6 మంది ఆర్వోలను, మరో 6మంది ఏఆర్వోలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందుర్గు మండలంలోని 22 గ్రామ పంచాయితీలో మొత్తం 23659 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 11680 మంది, స్త్రీలు 11979 మంది ఉన్నారని వివరించారు.

## సమసమాజ దీప్తి కోసం మహాత్మా ఫూలే అడుగుజాడల్లో నడవాలి

### - గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ నేతల పిలుపు



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 28):

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి వార్డు కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గౌడవెల్లి మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ,.. పూలే బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, అణగారిన ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యంగా కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో వెలుగైన అధ్యాయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు డి. గోపాల్, గౌడవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్. వినోద్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నేత పి. మురళి గౌడ్, మాజీ వార్డు సభ్యులు రాజు గౌడ్, అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి : శంషాబాద్ డిసిపి రాజేశ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(నవంబరు 28) : గ్రామ పంచాయితీ ఎన్నికలను గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేశ్ ఆదేశించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ, పోలీసు పహారా వంటి అంశాల పట్ల స్థానిక అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని, శాంతి బద్రతల్లో ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ, షాద్‌నగర్ పట్టణ సిఐ విజయ్‌కుమార్, ఎస్ఐ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముతో కండ్లు పోతున్నాయ్ ... రోడ్లు బాగుచేయండి సార్...

### – నెలల తరబడి దుమ్ముతో చచ్చిపోతున్నామ్





పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28): తాండూరు–సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల కందనెల్లితండా నుండి కోటపల్లి వరకు రహదారిపై అడుగడుగున గుంతలు పడి , గాజీపూర్ కల్వర్ట్ వద్ద మట్టి గుంతలదుమ్ముతో కండ్లు పోయిన ఎవరు పట్టించుకోవడం లేదని, వెంటనే సంబందిత అధికారులు స్పందించి రోడ్లు బాగుచేయాలని పలు గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు. ప్రతి నిత్యం ప్రభుత్వ కార్యాలయాలకు, వివిధ గ్రామాలకు వెళ్లె ప్రయాణికులు దుమ్ముతో కండ్లు పావడుతున్నాయని, ఇలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్దేముల్, బుద్దారం, నాగులపల్లి, మారేపల్లి, ఓగ్లాపూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గుంతలు పడటం .. రోడ్ల పై దుమ్ము రాలడంతో ప్రయాణం నరకంగా ఉందని ప్రయాణికులు, వహణదారులు వాపోతున్నారు. కనీసం పాలకులు, సంబందిత అధికారులు స్పందించి కనీసం తాండూరు నుండి కోటపల్లి వరకు పడిన గుంతలతో పాటు గాజీపూర్ కల్వర్టు వద్ద మట్టిపై కంకర వేసి దుమ్ము రాకుండ చుదాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా**

**... ఎదులాబాద్ పునరావాస కేంద్ర సందర్శనలో హామీలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 28):

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సంబరాల్లో భాగంగా జిల్లాలోని దివ్యాంగులకు అవసరమైన పూర్తిస్థాయి పునరావాస, సంక్షేమ సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్ గ్రామంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ఆమె సందర్శించి, అక్కడి సేవలు, సౌకర్యాలు, అవసరాలపై అవగాహన తీసుకున్నారు.

కేంద్రంలో ప్రస్తుతం 110 మంది దివ్యాంగులు పునరావాస సేవలు పొందుతున్నారని అదనపు కలెక్టర్ వెల్లడించారు. వీరిలో ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులకు త్వరలోనే స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ వంటి కీలక వైద్య, శారీరక అభివృద్ధి సేవలను తప్పకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అలాగే, దివ్యాంగులకు మంజూరు కావాల్సిన పెన్షన్ల అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

కేంద్రానికి ఎదురుగా ఉన్న రోడ్డు అసౌకర్యంగా ఉండటంతో ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దివ్యాంగుల తల్లిదండ్రులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్.. రోడ్డును మెరుగుపరచేందు




కు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

సందర్శన సమయంలో కేంద్రంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దివ్యాంగులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. వారితో కలిసి కేక్ కట్ చేయించి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దృశ్యం అక్కడ హర్షాతిరేకాలకు కారణమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాంబశివరావు, స్థానిక దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షురాలు రవి, స్థానిక మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్‌ముకి సంబరాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 28):

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే చెక్‌ముకి సైన్స్ సంబరాల్లో భాగంగా శుక్రవారం జిల్లా స్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు వెంకటరమణ, ఎంఈవో రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు, పుస్తకాల్లో చదువుకున్న సైన్స్ పాఠాలు నిత్య జీవిత సమస్యలను ఎదుర్కొనేందుకు వినియోగించేలా పాఠ్య ప్రణాళిక ఉండాలన్నారు. గ్రహణాలు, చేతబడులు, మూఢనమ్మకాలకు బలి కాకూడదన్నారు. విజ్ఞాన సమాజంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థులు శ్రద్ధగా చదవాలని సూచించారు. పర్యావరణం కాలుష్యం, చెట్ల నరికివేత అకాల వర్షా', క్లౌడ్ బర్స్ట్‌కు కారణాలు అన్నారు. డ్రగ్స్, బెట్టింగ్, జూదం లాంటి చెడువ్యసనాలకు గురై అమూల్యమైన జీవితాలను అంధకారం చేసుకోకుండా విద్యార్థులు తమ మార్గాన్ని శాస్త్రీయత వైపు కొనసాగించాలన్నారు. శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు.

జిల్లా స్థాయి చెక్‌ముకి టాలెంట్ టెస్టులో కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మనీష, మెహరున్నీసా, ప్రవష్టి, శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తీక్, అజయ్, విష్ణుప్రియ, గురుకుల పాఠశాలకు



చెందిన చరణ్, సూర్య తేజ, సూర్యప్రకాశ్, శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల తాండూర్‌కు చెందిన వైష్ణవి, హరికృష్ణ, కార్తీక్‌రెడ్డిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో, జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రశంస పత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు స్వామి, జిల్లా కో ఆర్డినేటర్ ఎఫ్.నర్సిములు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటప్ప, యేసురత్నం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటుపై జడ్పీ భవనంలో పరిశీలన

**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 28):**

మేడ్చల్ పట్టణంలో ప్రజలకు రెవెన్యూ, ఆస్తి రిజిస్ట్రేషన్ సేవలను ఒకే కేంద్రంలో అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో సబ్ రిజిస్ట్రార్ మరియు తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయం భవనంలో ఏర్పాటు చేసే ప్రతిపాదనపై శుక్రవారం ప్రాథమిక పరిశీలన చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన భవనంలోని ఖాళీ గదులు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు కార్యాలయాల ఏర్పాటు ఆధునిక, సమీకృత విధానంలో ఉండాలని సూచించారు. దస్త్రావేజుల నిర్వహణలో జాప్యం లేకుండా డిజిటల్ సదుపాయాలు, టోకెన్ ఆధారిత



సేవా విధానం, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

జిల్లా రవాణా శాఖ (ఆర్టీఏ) సభ్యుడు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కొత్త కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా సూచిక బోర్డులు, హెల్ప్‌డెస్క్, సిబ్బంది సహకార వ్యవస్థ అందుబాటులో ఉండాలని సూచించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమణా రెడ్డి, వర్ధా రెడ్డి, వర్ధి రెడ్డి, రమేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

**● మూడుచింతలపల్లి వ్యవసాయ అధికారి రవి కుమార్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్ 27):**



హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో వరిని పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి.దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల రైతులకు అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్ద ని రైతులకు మూడుచింతలపల్లి వ్యవసాయ అధికారి రవికుమార్ సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుందనీ, వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. వరి కొయ్య లు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంద న్నారు. నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందనీ, ముఖ్యం గా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయ న్నారు. దీంతో పంట దిగుబడి సరిగా రాకపోవడంతో పాటు, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయన్నారు. పంటలకు అవస రమైన ఖనిజ లవణాలు దెబ్బతినడమే కాకుండా పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమా దం ఉందన్నారు. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపో వడంతో పర్యావరణానికి హాని కలుగుతుందనీ తెలిపారు

## మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని కలసిన...
## రెగోండి సర్పంచ్ అభ్యర్థి సాకమేళ్ల శివ



**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని కలసిన రెగోండి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సాకమేళ్ల శివ**

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)॰ తాండూరు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని పెద్దేముల్ మండల రెగోండి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సాకమేళ్ల శివ శుక్రవారం రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ సమక్ష్యంలో రోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రెగోండి గ్రామ పంచాయతి నుండి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమేళ్ల శివను గ్రామ ప్రజలు, యువకులు, మహిళల సహకారంతో తప్పకుండా విజయం సాధిస్తామని మాజీ సర్పంచ్ హైదర్ తెలియచేశారు. శుక్రవారం కందనెల్లి నామినేషన్ క్లస్టర్‌తో నామినేషన్ వేయడం జరిగిందని తెలియచేశారు. గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తమను తప్పకుండా గెలపిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు మాజీ ఎంపీపీ భర్త రుక్మాపూర్ రమేష్, మాజీ సర్పంచ్ సంజయ్యగౌడ్, పాపయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో
## నిందితుడికి జీవిత ఖైదు
## : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)॰

పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2016 సంవత్సరం లో నిండు గర్భిణిని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా గౌరవ ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000/- జరిమానా విధించినట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందన్నారు. కేసు వివరాలలోకి వెళితే... బండపల్లి గ్రామం, పెద్దేముల్ మండలం నివాసి అయిన గుండె పల్లి రవి తన భార్యకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు పుట్టినారు అని శారీరకంగా, మానసికంగా వేదింపులకు గురిచేసేవాడని 2016 సంవత్సరం లో తన భార్య మళ్ళీ 8 నెలలతో కడుపుతో ఉండటం తో మళ్ళీ ఆడ పిల్లాకే జన్మనిస్తుందనే తన అమ్మ మాటలు విని అనుమానం పెంచుకొని ఎలాగైనా హతమార్చాలి అనే ఉద్దేశం తో 2016 సం"రం లో జనవరి 03 తేదీన భార్యను అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చడం జరిగిందన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే అప్పటి పెద్దేముల్ ఎస్ఐ క్రిష్ణ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం కరణ్ కోట్ సిఐ సైది రెడ్డి ఇట్టి కేసులో దర్యాప్తు చేసి కోర్ట నందు చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పాలుపంచుకున్న అధికారులు, ఈ ప్రక్రియలో సహకరించిన ఇతర ముఖ్య అధికారులకు అభినందనలు తెలిపారు.

## జూకల్ సర్పంచ్ స్థానానికి మల్లారెడ్డి నామినేషన్ : మాజీ సర్పంచ్ నరసమ్మ సంపూర్ణ మద్దతు

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : శంషాబాద్ లో రెండవ రోజు నామినేషన్ల పర్వంలో 32 సర్పంచులు 169 వార్డుల కు నామాంక పత్రాలను సమర్పించారు. మండలంలోని జూకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి మల్లారెడ్డి శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. రెండవ రోజు నామినేషన్ల పర్వాన్ని పురస్కరించుకొని ఆయన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు మరోవైపు సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన మల్లారెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ నరసమ్మ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



# కాలుష్య సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాఘవేంద్ర రెడ్డి

**"పోచమ్మ కుంటలో పెరుగుతున్న కాలుష్యంపై చర్యలు తీసుకుంటాం : ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28): పోచమ్మ కుంట కాలుష్యం వల్ల చుట్టు పక్కల కాలనీ ప్రజలు ఎదుర్కొన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏఐసిసి కోఆర్డినేటర్ బొయపల్లి రాఘవేందర్ రెడ్డి.

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పోచమ్మ కుంటలో వేగంగా పెరుగుతున్న కాలుష్యం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. 4, 5, 26వ డివిజన్ల నుంచి విడుదలవుతున్న డ్రైనేజ్ వ్యర్థాలు కుంటలోకి చేరి తీవ్ర కాలుష్యానికి దారి తీస్తున్న నేపథ్యంలో సమస్యను నేతలు సమీక్షించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..

పోచమ్మ కుంట కాలుష్యం వల్ల చుట్టుపక్కల కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ ఆ ప్రాంతంలో చర్యలు ప్రారంభించారు.

ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పోచమ్మ కుంటకు శాశ్వత పరిష్కారం అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

పోచమ్మ కుంట కాలుష్యం నుండి ప్రజలకు శాశ్వత విముక్తి కల్పించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తాను. సమస్యను అధికారులతో సమగ్రంగా చర్చించి త్వరితగతిన శుభ్రపరిచే చర్యలు చేపడతాం అని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

పరిశీలన కార్యక్రమంలో రామిడి హిల్స్ కాలనీ అధ్యక్షుడు రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పాండు నాయక్, అంజన్ రావ్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి పోచమ్మ మరణం పట్ల సిఐటియు నేతల సంతాపం

**"పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28):మహేశ్వరం ప్రాంతానికి చెందిన దాసరి పోచమ్మ మరణం పట్ల సిఐటియు నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కన్నుమూత కార్మిక సంఘాల వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి కలిగించినట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, అలాగే సీనియర్ నాయకులు యాదగిరి చారి, శివ ప్రచండ, నిరంజన్, లక్ష్మారెడ్డి, వెంకయ్య, కిషన్, మల్లికార్జున్ నివాళులర్పించారు.

మృతదేహాన్ని సందర్శించిన నాయకులు పోచమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి సిఐటియు నేతల భరోసా ఇస్తూ, ఏ కష్ట సమయంలో పోచమ్మ కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని సిఐటియు నాయకులు హామీ ఇచ్చారు. పోచమ్మ అకస్మిక మరణం కార్మిక సంఘాల కార్యకర్తలలో లోటు నింపలేని నష్టమని పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఆసక్తికరంగా వృత్తుల వైభవం పరిచయం

**- "విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి" - "జిల్లెలగూడ లార్డ్స్ స్కూల్‌లో వారసత్వ వృత్తుల అవగాహన దినోత్సవం"**




బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28): జిల్లెలగూడలోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బ్రాంచ్‌లో వారసత్వ వృత్తుల అవగాహన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పూర్వీకుల వృత్తులను చిన్నారులకు పరిచయం చేసి, వాటి సామాజిక ప్రాముఖ్యతను అర్థం చేయించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ సిద్దాల మానస వివిధ సంప్రదాయ వృత్తుల ఉద్భవం, వాటి విలువ, సమాజ నిర్మాణంలో వాటి పాత్రను విద్యార్థులకు సరళంగా, అర్థమయ్యే రీతిలో వివరించారు. రైతులు, కళాకారులు, బంగారు పనివాళ్లు, నూలు నేయువారు, మట్టి పనివాళ్లు వంటి వృత్తులు దేశ సంస్కృతికి ఆదారస్తంభాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు తమ కుటుంబాల్లో కొనసాగిన పూర్వీకుల వృత్తులను గుర్తుచేసుకుని చిన్న ప్రదర్శనలు, పోస్టర్లు, మోడళ్ల రూపంలో తమ ప్రతిభను వెల్లడించారు. ఈ భాగస్వామ్యం కార్యక్రమాన్ని మరింత రంగులద్ది ఆకర్షణీయంగా మార్చిందనీ అన్నారు. ఉపాధ్యాయులు సాధన, స్వప్న, జ్యోతి, శ్రావణి, రేఖ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వారసత్వ వృత్తులపై అవగాహన, గౌరవభావం గణనీయంగా పెరిగిందన్నారు. మన సంస్కృతి పిల్లలకు చేరాలనీ ప్రిన్సిపాల్ మరియన్ మాట్లాడారు.. మన సంస్కృతి, మన మూలాలను పిల్లలు తెలుసుకోవడం అత్యంత అవసరం అన్నారు. సంప్రదాయ వృత్తుల పట్ల గౌరవాన్ని పెంచడం ప్రతి విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పాఠశాలలో సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించి, విద్యార్థుల్లో వారసత్వ విలువలను మరింత పటిష్టం చేసిందినీ తెలిపారు.

## మీర్ పేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ఉత్సవాలు

**"ప్రజల్లో సమైక్యత, అవగాహనకు పూలే సిద్ధాంతాలు దారి.."**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్దఎత్తున హాజరై ఘన నిహాళి అర్పించారు. వివిధ వర్గాల నాయకుల హాజరుతో వేడుకలకు కొలువుదీరిన వేడి మారింది. మహనీయుని వర్ధంతి ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, మాజీ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కాశిరాం యాదవ్, రంగ గౌడ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు గంగమ్మ, లక్ష్మణ్ ముదిరాజ్, బి ఆర్ఎస్ పార్టీ 39వ డివిజన్ అధ్యక్షులు లప్ప లక్ష్మణ్,కమిటీ యూత్ నాయకులు హరికాంత్, గౌతమ్, నాటి శివ, మధు తదితరులు పాల్గొన్నారు. సామాజిక సమానత్వం, విద్యారంగంలో మహాత్మా పూలే చేసిన కృషిని నాయకులు స్మరించారు. పూలే చూపిన సమానత్వ మార్గం నేటికీ అందరికీ ప్రేరణగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం పూలే సిద్ధాంతాలను అనుసరించాల్సిన అవసరాన్ని ప్రసంగకులు వివరించారు. ఆయన ఆశయాలు మరింతగా ప్రజల్లో వ్యాప్తి చెందాలని సమష్టిగా కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. వర్ధంతి సందర్భంగా పాల్గొన్న సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అసమానతల నిర్మూలనకు పూలే చేసిన సేవలు అమోఘం

**"జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం.. భవన నిర్మాణ కార్మిక నాయకులు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుబ్రహ్మణ్యం కాలనీలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జర్పుల శివప్రచండ అధ్యక్షత వహించిన, ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, మహిళా సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

అసమానతల నిర్మూలనకు పూలే చేసిన సేవలు అమోఘం అని తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు వల్లపోలు నరసింహ మాట్లాడుతూ.. దేశంలో అసమానతలను తొలగించి సమానత్వం స్థాపించడానికి పూలే జీవితాంతం పోరాటం చేశారు. అజ్ఞానం, మూఢనమ్మకాల నుంచి ప్రజలను బయటకు తీసుకురావడంలో ఆయన కృషి అపారమైనదినీ అన్నారు.

విద్య మాత్రమే సమాజాన్ని ముందుకు నడిపే శక్తి అనే నమ్మకంతో పూలే చేసిన పోరాటం ఫలితంగానే అణగారిన వర్గాలకు విద్య అందుబాటులోకి వచ్చిందని గుర్తుచేశారు.

సావిత్రిబాయి పూలే త్యాగాలు సమాజాన్ని మారుస్తూ, పూలే ఆశయాల సాధనలో సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలు, చేసిన సేవలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు దారితీశాయని నరసింహ పేర్కొన్నారు.

పూలే దంపతుల స్ఫూర్తితోనే భవన నిర్మాణ కార్మికుల సమస్యలు సహా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీను, లక్ష్మణ్, రాజశేఖర్, పవన్, శ్రీలేఖ, జయలక్ష్మి, అన్నపూర్ణ, లత, వాణి, రాములమ్మ, రాజేష్ తదితరులు పాల్గొని పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వినాయక హిల్స్‌లో శ్రీ అయ్యప్ప మహపడి పూజ మహోత్సవం

**"వేడుకకు హాజరైన నాయకులు, కాలనీ ప్రజలకు ధన్యవాదాలు"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ వినాయక హిల్స్ కాలనీ ఫేజ్%-%2లో దాసాంజనేయ శివాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు స్థానిక భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ మహపడి పూజలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రామ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయం.. భక్తి సమన్వయంగా జరిగిన వేడుక మహోత్సవం సందర్భంగా ఆలయం పరిసరాలు రంజుగా అలంకరించబడగా, భజనలు, హారతులతో భక్తులు భక్తిసాంద్రంగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో కాలనీ అభివృద్ధి, శాంతి%-%సమృద్ధి కలగాలని నాయకులు ఆకాంక్షించారు. వేడుకకు హాజరైన నాయకులు, కాలనీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయ తొలగింపుపై ఆగ్రహం

● హిందూ మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం ● ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) :**

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారంలో శ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని రెవెన్యూ అధికారులు తొలగించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రోడ్డు మీద బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యగా పరిగణించని దేవాలయం ఇప్పుడు ఎటువంటి అవసరంతో తొలగించాల్సి వచ్చిందో అధికారులు సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడిన అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను అవమానించే విధంగా వ్యవహరిస్తే కఠినమైన ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ధర్నా కారణంగా అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిరసన కారులను నచ్చజెప్పి కార్యక్రమాన్ని ముగింపచేశారు. ఈ నిరసనలో మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దం కుమార్, గౌడ సంఘం నాయకులు, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజు 16 సర్పంచ్ నామినేషన్లు... : 43 వార్డు మెంబర్ నామినేషన్లు

**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 28):**

తాండూరు మండలంలోని 33 గ్రామపంచాయతీలకు శుక్రవారం 16 సర్పంచ్ నామినేషన్లు, 43 వార్డ్ సభ్యుల నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లకు రెండవ రోజు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు తప్పులు పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసా గించాలి : ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిం చాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన, అట్టడు గు వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరా వు పూలే చేసిన సేవలు కొనియాడదగినవన్నారు. జ్యోతిరావు పూలే ఆలోచనలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.

# తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నార్త్ ఈస్ట్ కనెక్ట్ అసోసియేషన్(ఎన్ ఈ సీ ఏ) ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నార్త్ స్ట్ కనెక్ట్ అసోసియేషన్ (ఎన్ ఈ సీ ఏ) లాంఛనంగా ప్రారంభమైంది. తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ 2025 ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఈ వేడుక జరిగింది. గురువారం రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడిగా పలు సృజనాత్మక, నిర్మాణాత్మక పనులు నిర్వహించడానికి సహకరిస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు, తెలంగాణప్రభుత్వం, సివిల్ సొసైటీకి మధ్య వారధిలా పనిచేయాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతుంది. తెలంగాణలో ఈశాన్య వర్గాల ప్రాధాన్యం గురించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ "భిన్నత్వంలో ఏకత్వం అనే మన దేశ నినాదాన్ని ఎన్‌ఈసీఏ ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నాను. సమైక్యతే ధ్యేయంగా, అభివృద్ధి దశగా కృషి చేస్తుంది. పాపారావు బియ్యాల – విశిష్ట ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి. తెలంగాణ ప్రభుత్వానికి మాజీ విధాన సలహాదారునిగా పనిచేశారు. అస్సాం హెూం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. డి. గౌతమ్ సావంగ్ – మాజీ ఐపీయస్ ఆఫీసర్ ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా పదవీ విరమణ చేశారు. అస్సాంలో పుట్టిన వ్యక్తి. అరుణాచల ప్రదేశ్‌లో మూలాలున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పెరిగిన అనుబంధం ఉంది. అక్కడి సాంప్రదాయాల మీద, సంస్కృతుల మీద లోతైన అవగాహన ఆయన సొంతం. డా. ఎస్. సహారియా – అస్సాంకి చెందిన వ్యక్తి. పద్మశ్రీ అవార్డు గ్రహీత. మన దేశంలో పేరుగాంచిన ట్రాన్స్ ప్లాంట్ సర్జన్.కిమ్స్ వ్యవస్థాపక డైరక్టర్. ఎన్నో దశాబ్దాలుగా ఈశాన్య రాష్ట్రాల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ముందుంటున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవ అత్యుత్తమమైనది. ప్రొఫెసర్ అజైలియు న్యుమాయ్ – హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో సోషియాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మణిపూర్ నుంచి వచ్చారు. ఈశాన్య భారతదేశంలో న్యుమాయ్ పేరు తెలియనివారు అరుదు. అక్కడి సమాజం గురించి, సామాజిక వర్గాల గురించి ఆమె చేసిన పరిశోధనలు ప్రఖ్యాతమైనవి. స్టీఫెన్ సేన్ – హైదరాబాద్‌కు చెందిన నిష్ణాతులైన న్యాయవాది. వైవాహిక, కుటుంబ సంబంధాల ద్వారా ఈశాన్య ప్రాంతాలతో సంబంధాలు కలిగిన వ్యక్తి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు, అక్కడ సామాజిక సవాళ్లు, తదితర న్యాయపరమైన అంశాల గురించి లోతైన పట్టున్న న్యాయవాది. డా. కె. రాజేశ్వరరావు – త్రిపుర కేడర్, 1988 బ్యాచ్ కు చెందిన విశిష్ట ఐఏఎస్ అధికారి. ఈశాన్య ప్రాంతంలో అపారమైన పరిపాలనా అనుభవం ఆయన సొంతం. సమాజంలో అణగారిన వర్గాలకు అవకాశాలను సృష్టించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకం. శ్రీధర్ ముప్పిడి – అత్యంత నిష్ణాతులైన పారిశ్రామికవేత్త, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించిన నాయకులు. ఈశాన్య ప్రాంతాలతో కుటుంబపరమైన సంబంధాలున్న వ్యక్తి. వృత్తిపరమైన అంశాలతో అనుబంధం కలిగిన నాయకుడు. ఈశాన్య ప్రాంత యువత, సమాజ అభివృద్ధికి తమవంతు మద్దతును చిరకాలంగా అందిస్తున్నారు.

## బొంరాస్ పేట్‌లో రెండవ రోజు సర్పంచులకు19, వార్డులకు 48, నామినేషన్లు

**బొంరాస్ పేట్, దుద్యాల్, మేజర్ న్యూస్ (గురువారం 27)**

సజావుగా కొనసాగుతున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బొంరాస్ పేట్ మండలంలో శుక్రవారం రెండవ రోజు 19 సర్పంచులకు, వార్డులకు 48, నామినేషన్లు అలాగే దుద్యాల మండలం లో 15 సర్పంచులు, 23 వార్డ్ మెంబర్లకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయా మండలాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెంకన్న గౌడ్, జైపాల్ రెడ్డిలో తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా రెండవ రోజు సజావుగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. అయ్యా పార్టీల అభ్యర్థులను ఖరారు పూర్తి చేయడంతో నామినేషన్ ప్రక్రియ ఊపందుకుంది. శుక్రవారం నాడు అమావాస్య రావడంతో కొందరు సెంటిమెంట్ గా ఆలోచించి వెనక్కి వెనక్కి తగ్గడం జరిగింది. నేటితో నామినేషన్లు లాస్టు ఉండడం మరికొందరు శనివారం సెంటిమెంట్ గా కలిసి వస్తుందని దృష్టిలో పెట్టుకొని నేడు మిగిలిన స్థానాలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.



## "జూబ్లీహిల్స్ స్థాయి పన్నులతో కీసర ప్రజలపై ఆర్థిక ఉచ్చు"

● విలీన నిర్ణయం వెంటనే ఉపసంహరించాలి
● మండలాన్ని మున్సిపాలిటీలుగానే కొనసాగించాలి
: బిజెపి డిమాండ్

**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 28):** కీసర మండలాన్ని జిహెచ్ఎంసీలో విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మండల ప్రజలను ఆర్థిక ఉచ్చులోకి నెట్టేలా ఉందని బిజెపి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు.

శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ, ఈ నిర్ణయం సామాన్య ప్రజలను మోసం చేయడమే కాకుండా, వారి జీవనాన్ని రోడ్డున పడేసేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు, పట్టణాలు మున్సిపాలిటీలుగానే కొనసాగితేనే దశలవారీగా అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

జూబ్లీ హిల్స్ లో చెల్లించే స్థాయిలో భారీ పన్నుల భారాన్ని కీసర మండల గ్రామాల ప్రజలపై మోపడం పూర్తిగా అన్యాయమని ఆయన విమర్శించారు. అంకిరెడ్డిపల్లి, బోగారం, యాద్గార్‌పల్లి, నర్సంపల్లి,తిమ్మాయి పల్లి గ్రామాల్లో రైతులు, రోజు కూలి నాలి చేసుకునే పేదలు కూడా ఇప్పుడు జూబ్లీహిల్స్ స్థాయి పన్నులు కట్టాల్సిన పరిస్థితి తీసుకురావడం దారుణమని అన్నారు. వ్యవసాయం, కూలి పనులే ఆధారంగా బతికే కుటుంబాలకు ఈ స్థాయి పన్నులు భరించడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు.

విలీన నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ఆదేశాలను ఉపసంహరించుకోవాలని, మండలాన్ని మున్సిపాలిటీలుగానే కొనసా గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోడుగా మండల పరిధి పక్క గ్రామాలను కలిపి కీసర మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని, స్థానిక అభివృద్ధి ఆకాంక్షలు నెరవేరాలంటే ఇదొక్కటే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఉట్కూరి పవన్ గౌడ్, జిల్లా నాయకులు దొబ్బల శ్రీశైలం, నాయకులు కోల శ్రీనివాస్ యాదవ్తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు -..

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28):

పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2016 సంవత్సరంలో నిండు గర్భిణిని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితు నికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000/- జరిమానా విధించినట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని తెలిపారు.ఇట్టి కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:బండపల్లి గ్రామం, పెద్దేముల్ మండలం నివాసి అయిన గుండె పల్లి రవి తన భార్యకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు పుట్టినారు అని శారీరకంగా, మానసికంగా వేదింపులకు గురిచేసే వాడు. 2016 సంవత్సరం లో తన భార్య మళ్ళీ 8 నెలలతో కడుపుతో ఉండటంతో మళ్ళీ ఆడ పిల్లాకే జన్మనిస్తుంది అనే తన అమ్మ మాటలు విని అనుమానం పెంచుకొని ఎలాగైనా హతమార్చాలి అనే ఉద్దేశం తో 2016 సం"రం లో జనవరి 03 తేదీన భార్యను అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చుడం జరిగింది.ఫిర్యాదు అందిన వెంటనే అప్పటి పెద్దేముల్ ఎస్ఐ క్రిష్ణ కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం కరణ్ కోట్ సిఐ సైది రెడ్డి ఇట్టి కేసులో దర్యాప్తు చేసి కోర్ట్ నందు చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.ఈ కేసు దర్యాప్తులో పాలుపంచుకున్న అధికారులు, ఈ ప్రక్రియలో సహకరించిన **ఇతర ముఖ్య అధికారులైన:** మొదటి ఐ.ఓ. కె. కృష్ణ (అప్పటి పెద్దేముల్ ఎస్ఐ),రెండవ ఐ.ఓ. సిహెచ్. సైది రెడ్డి (అప్పటి తాండూర్ రూరల్ సర్కిల్ సీఐ),ప్రస్తుత తాండూర్ ఎస్‌డీపీఓ ఎన్. యాదయ్య,ప్రస్తుత తాండూర్ రూరల్ సీఐ సర్కిల్ ఎం. ప్రవీణ్ కుమార్ రెడ్డి,ప్రస్తుత SHO పెద్దేముల్ పీఎస్ పి. శంకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి,సిడిఓ డి. సాయి రామకృష్ణ,మరియు లైజన్ ఆఫీసర్లు ఎస్. శ్రీనివాస్ (ఎస్ఐ), ఇ. చంద్ర శేఖర్ (ఏఎస్ఐ) లకు,జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## విద్యానగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్ ఫేస్ 2 వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ లు శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ పనులకు 12 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా తలారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... సమస్యను సత్వరమే పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విద్యానగర్ ఫేస్ 2 కాలనీవాసులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ రంగారెడ్డి జిల్లాను అమ్మకానికి పెట్టేందుకు ప్రయత్నిస్తుంది

### ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 28 ) : హైదరాబాద్ నగర శివారులోని మున్సిపాలిటీలను జీహెచ్ఎంసిలో కలపడాన్ని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్టంలోనే రంగారెడ్డి జిల్లా అతి ఉన్నతమైన సంపద కల్గిన జిల్లా అని,జిల్లాలోని సంపదను కొల్లగొట్టేందుకు డిస్ట్రిక్ ఫర్ సేల్ అన్నట్టుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం తుర్కయంజాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిస్తే,నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ జిల్లాను అమ్మకానికి పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం కేసీఆర్ పెద్ద కంపెనీలను తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఫోర్త్ సిటీ పేరుతో ఫోర్ బ్రదర్స్ భారీ రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపి.. స్వీయ లాభం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక జీడీపీ కలిగిన రంగారెడ్డి జిల్లాపై రేవంత్ రెడ్డి కన్ను పడిందన్నారు. ఈ జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసి ప్రజలపై భారీ పన్నుల భారాన్ని మోపే ప్రయత్నం చేస్తున్నారని, జిల్లా ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రభుత్వం ముందుకెళ్తోందని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఉనికి, హక్కులు కాపాడేందుకు ఎంతదూరమైన వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని%ౌ% ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. జీహెచ్ఎంసీలో శివారు మున్సిపాలిటీలను కలపడం పూర్తిగా అన్యాయమని, దీనికి వ్యతిరేకంగా మిగతా పార్టీలతో కలిసి బలమైన పోరాటానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొక్క గౌతమ్ రెడ్డి, చెవుల దశరథ, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, కల్యాణ్ నాయక్, కొండ్రు మల్లేశ్, సంపతీశ్వర్ రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, పల్లె గోపాల్ గౌడ్, ఏనుగు ఆనంద్ రెడ్డి,చెరుకు రఘు గౌడ్, మేతరి అశోక్, చెవుల నరేందర్, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జరిమానాలు విధిస్తున్న మార్పు రాదా

### చెరువు సమీపంలో చెత్త వేసిన వ్యక్తికి 15వేల జరిమానా




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28):బహిరంగ ప్రదేశాలు, చెరువు సమీపంలో చెత్త వేయరాదని, చెత్త వేసిన వారికి జరిమానా తప్పదని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ప్రజలను పలుమార్లు హెచ్చరించిన మార్పు రావడంలేదని, ప్రజలలో మార్పు కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. జల్ పల్లి పురపాలక సంఘం పరిధిలోని బాబాకాంటా సమీపంలో డీసీఎం వాహనం (టీఎస్07యుఎఫ్1819) ద్వారా ఓ వ్యక్తి చెత్తను పారవేయడం గమనించిన మున్సిపల్ సిబ్బంది, వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, డీసీఎం వాహనం సుజావుద్దీన్ అనే వ్యక్తిదని గుర్తించారు. సంబంధిత వ్యక్తిపై పర్యావరణ చట్టం, మున్సిపల్ శుభ్రత నియమావళి ప్రకారం రూ.15 వేలు జరిమానా విధించి, ఇలాంటి చర్యలకు మరల పాల్పడితే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తని పారవేయడంతో పర్యావరణానికి హాని కలగడమేగాక, ప్రజలు అనారోగ్యానికి గురి అవుతారన్నారు. ప్రజలు నివాసముండే ప్రాంతాలు, చెరువుల వద్ద చెత్త వేయడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే జరిమానాలతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోయినుద్దీన్, ఎన్విరాన్మెంటల్ అధికారి ఎం శ్రీనివాస్, మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి : ఎంపీడీవో ఎన్నికల అధికారి కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 28) ఎన్నికల నిబంధనలను అందరూ ఖచ్చితంగా పాటించాలని ఎంపీడీవో, ఎన్నికల అధికారి కుసుమ మాధురి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మండలం మేడిగడ్డ - నాగర్ కర్నూల్ జిల్లా సరిహద్దులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను ఆమె సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. అందులో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న క్యాలెండర్ల ను తొలగింప జేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు మండలంలో నాలుగు రిటర్నింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. రిటర్నింగ్ అధికారులకు నేడు ఎన్నికల సామాగ్రిని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాలలో వీడియో సర్వైవల్ టీం ఇన్చార్జ్ శరత్, ఎంఈఓ పాండు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ డిసిసి అధ్యక్షునిగా పున్న కైలాష్ నేత

### గాంధీ భవన్‌లో శుభాకాంక్షలు తెలిపిన చేనేత విభాగం అధ్యక్షులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28): పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమకారుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి పున్న కైలాష్ నేత నల్గొండ డిసిసి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో పున్న కైలాష్ నేతను, పద్మశాలి చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం వివర్ సెల్ అధ్యక్షులు మస్నా రవికుమార్, చేనేత విభాగానికి సంబంధించిన పలువురు నాయకులు ఘనంగా సన్మానించి,పద్మశాలీయులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నల్గొండ డిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన పున్న కైలాష్ నేత పద్మశాలి ఐక్యతకు కృషి చేయాలని, వెనుకబడ్డ పద్మశాలీయులకు చేయూతను ఇచ్చి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ వరలక్ష్మి, శివ నేత, కే నరసింహ, బాలు నేత తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ రోడ్డు బాధితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 28) గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి బదులు ఇవ్వాలని లేని పక్షంలో ఎకరాకు కోటిన్నర రూపాయల పరిహారం అందించాలని భునిర్వాసిత రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి, సాకి బండ తండా లలో భూ నిర్వాసితుల తో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ రాజు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా మూడు పంటలు పండే భూములను నమ్ముకొన్న గిరిజన, సన్న, చిన్న కారు రైతులమైన తాము జీవనోపాధి పొందుతున్నామని, భూములు కోల్పోతే తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని వారు చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు అలైన్మెంట్ మార్చి సమీపంలోని ప్రభుత్వ భూముల నుండి నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో తాము ఆశించిన పరిహారం అందించి ఇంటికో ఉద్యోగం, ఫ్యూచర్ సిటీలో ఒక ప్లాట్ ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, నిర్వాసితుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఫయాామ్ ఖాద్రి, ఎస్ఐ వెంకటేష్ , నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28):వృద్ధుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జల్ మళ్ళి మున్సిపాలిటీ, ప్రెస్ కాలనీలో నివాసం ఉంటున్న కుర్వా మహేష్ చక్రవర్తి అతని తండ్రి కుర్వా భీమ్ శప్ప (57) మానసిక అనారోగ్యంతో బాధపడుతూ, ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈనెల 20న ఇంటి నుండి బయటకు వెళ్లిన బీమ్ శప్ప తిరిగి రాలేదు. దీంతో కుర్వా మహేష్ తన తండ్రి ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీలభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## 2025 విత్తన చట్టంపై అవగాహన




రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : 2025లో కొత్త విత్తన చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తుంది. ఈ ముసాయిదాపై శుక్రవారం కలెక్టరేట్‌లో అభిప్రాయ సేకరణ చేపట్టారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త మధుశేఖర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నూతన ముసాయిదా విత్తన బిల్లు 2025 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డి. ఉష, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సురేష్, శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ, డీలర్లు, విత్తన కంపెనీలు, ఎన్జీవోలు పాల్గొన్నారు.